విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల మంగళవారం 3 సెప్టెంబర్ 2024 పేజీలు : 5 వెల : 2.00


## విపత్తులను ఎదుర్కొనేందుకు టీజీ డీఆర్ఎఫ్ ఏర్పాటు సీఎం రేవంత్ రెడ్డి



**సెప్టెంబర్ 2 (మన వార్తా ప్రతినిధి )**
హైదరాబాద్ భవిష్యత్తులో భారీ వర్షాలు, వరదల వంటి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తెలంగాణ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (టీజీడీఆర్ఎఫ్) ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదలపై హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్‌తో పాటు అన్ని శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. 25 పెద్ద టవర్లు కూలిపోయినప్పటికీ విద్యుత్తు సిబ్బంది వెంటనే కరెంట్ సరఫరాను పునరుద్ధరించారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అదే విదంగా 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్తు సమస్యలు, ప్రమాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని గుర్తించి తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించి నష్టాలను నివారించాలని చెప్పారు. వాగులు, వంకలు పొర్లుతున్న దృష్ట్యా దెబ్బతిన్న రోడ్లు, వరద ప్రవహిస్తున్న రోడ్లపై నుంచి ఎవరూ దాటే ప్రయత్నం చేయవద్దని ముఖ్యమంత్రి హెచ్చరించారు. రెవెన్యూ, పోలీసు, ఇతర విభాగాల అధికారులు బృందాలు ఏర్పడి అన్ని చోట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి తెలిపారు.

## సివిల్ ఫిర్యాదులను కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలి



**-జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ IPS ...**
**నారాయణపేట జిల్లా . సెప్టెంబర్ 02. (మన వార్త ప్రతినిధి)**
.
ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ %ఖ్రూా% బాధితుల నుండి మొత్తం 06 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా %జ×, ూ×% లకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు సూచించారు. భూములకు సంబంధించి గొడవలు పెట్టుకోరాదు అని అందరూ సామరస్యంగా మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కోరారు. అధికారులు బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారాన్ని బాధితులకు తప్పకుండా తెలపాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## 1056 ప్రభుత్వ భూమికి హైడ్రానే అసలైన మందు

**-19 ఎకరాల37 గుంటలు...**
**-కబ్జాదారుల నుండి కాపాడండి ఫెన్సింగ్ వేయండి...**
**-ప్రభుత్వ,ప్రజా అవసరాల కోసం ఉపయోగించండి ...**
**-బడా బాబుల ఒత్తిడి ఉంటే హైడ్రాకు అప్పగించండి స్థానికులు...**
**అమీన్పూర్ సెప్టెంబర్ 02 ( మన వార్త ప్రతినిధి):**





1056 ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుందని వెల్లువెత్తుతున్న ఫిర్యాదుల మేరకు స్థానిక ఎమ్మార్వో ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములలో ఉన్న ప్రహరీ గోడలను కూల్చి స్థిర నిర్మాణాలకు, షెడ్డులకు నోటీసులు ఇచ్చారు అనంతరం అధికారులు చర్యలు తీసుకునేలోగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన అక్రమార్కులు స్థానిక ఎమ్మార్వో, రెవెన్యూ , సర్వే అధికారులపై తీవ్రమైన ఒత్తిడి తీసుకొస్తున్నారని సర్వేలపై సర్వేలు చేయించి ఇతర పట్టా సర్వే నెంబర్ గల భూమిలో వాళ్ల నిర్మాణాలు ఉన్నట్టుగా నిర్ధారించమని బడా బాబులతో ఒత్తిడి తీసుకొస్తున్నారని అందువల్లనే ప్రభుత్వ భూమిలో వెలసిన నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని స్థానికంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో హైడ్రానే వీళ్లకు అసలైన మందు అని, స్థానిక రెవెన్యూ అధికారులు ఈ విషయాన్ని హైడ్రా దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నారు.

## రోడ్లపై వర్షపు నీరు నిల్వకుండా అధికారులు జాగ్రత్త గా పనిచేయాలి



**-ఎమ్మెల్యే కేపీ వివేకానంద..**
**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,02,(మన వార్త)** కుత్బుల్లాపూర్ లోని జంట సర్కిళు కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల ఉప కమిషనర్లు నర్సింహా, మల్లారెడ్డి లతో వివిధ విభాగాల అధికారులతో కలిపి గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్లలోని కాలనీలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి వర్షపు నీటి ప్రభావాన్ని తగ్గించాలన్నారు. అదేవిధంగా ప్రజలు సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియాల బారిన పడకుండా దోమల నివారణకై కాలనీలలో స్ప్రే చేయించాలి, అదేవిధంగా నీరు నిల్వ ఉండకుండా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఇంజనీరింగ్ డిఈ రూపాదేవి, ఏఈ లక్ష్మీ గణేష్, కిష్టప్ప, మల్లారెడ్డి, రవీందర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంతాల్లో సీతక్క పర్యటన

### అధికారులతో సమీక్ష సమావేశం...



**సెప్టెంబర్ 2 (మనవార్త ప్రతినిధి )**ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా అటవీ ప్రాంతంలో కురుస్తున్న అతి భారీ వర్షాల కారణంగా ప్రధాన చెరువులు, వాగులుపొంగిపొర్లుతున్నాయి. ఈ క్రమంలో.. మేడారం వద్ద ఉన్న జంపన్న వాగు దెయ్యాల వారు, జీడి వాగు భీకరంగా ప్రవహిస్తున్నాయి. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే తాడ్వాయి-పస్రా మధ్య ఉన్న జాతీయ రహదారి తెగిపోయింది. దీంతో అప్రమత్తమైన అధికారులు పర్యాటక ప్రదేశాలు మూసివేశారు. ములుగు జిల్లాలో ఉన్న లక్నవరం, రామప్ప, బొగత జలపాతాలు మూసివేత వరద ముప్పు పై అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష చేశారు. అనంతరం వరద ముంపు ప్రాంతాల్లో సీతక్క పర్యటించారు.

## వరద ప్రాంతాల్లో పర్యటించిన ఏపీ ముఖ్యమంత్రి




**మన వార్త** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబులో ఉన్న గుడ్ క్వాలిటీ కష్టమేంటో ఆయనకు తెలుసు. విజయవాడ వరద నీటిలో మునిగిపోయి ఉంటే నిన్న సాయంత్రం నుంచి అక్కడే మకాం వేశారు. చివరకు మంత్రులు కూడా ఆ పక్కకు రాలేదు. ఎమ్మెల్యేలు కూడా దరిదాపుల్లోకి చేరలేదు. కానీ చంద్రబాబు మాత్రం సింగ్ నగర్ లో మూడు సార్లు పర్యటించారు. సాయంత్రం, రాత్రి కూడా ఆయన పర్యటనలు సాగింది. నీళ్లలో ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఉన్న ప్రజలకు భరోసా ఇచ్చారు. వారికి భోజన సదుపాయాలు కల్పించడం కోసం అన్ని రకాలుగా ప్రయత్నాలు చేశారు. ప్రయివేటు హొటల్స్ తో మాట్లాడి భోజనం ఏర్పాట్లు చేశారు. అక్షయ పాత్ర నుంచి భోజనం, మంచినీటి బాటిల్స్ తెప్పించి వారి చేతనే పంపిణీ చేయించారు. సమీక్షలు చేస్తూనే... ఒక వైపు అధికారులతో సమీక్షిస్తూనే మరొక వైపు కేంద్రంతో మాట్లాడి మరబోట్లతో పాటు హెలికాప్టర్లను తెప్పించడంలో చంద్రబాబు సక్సెస్ అయ్యారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఇటు మంత్రులను, ఎమ్మెల్యేలను వార్డుల వారీగా బాధ్యులను చేస్తూ ఇటు పాలనపరమైన చర్యలు తీసుకున్నారు. ఆస్తి నష్టాన్ని ఎటూ నివారించలేమని తెలుసు. కానీ ఒక్క ప్రాణం కూడా పోకూడదన్న తపన చంద్రబాబులో కనిపిస్తుంది. ఆ కసి ప్రస్తుతం ఉన్న పొలిటికల్ లీడర్లలో కనిపించదు. జనంలోకి వెళ్లేందుకు వాళ్లు సాహసించరు. కానీ చంద్రబాబు మాత్రం అందరికంటే భిన్నం. అందుకే ఆయనను ట్రబుల్ షూటర్ గా పేరుంది. గతంలో విశాఖలో హుద్ హుద్ తుపాను వచ్చినప్పుడు కూడా విశాఖలో బస్సులోనే ఉండి పరిస్థితి సద్దుమణిగే వరకూ అధికారులను నిద్రపోనివ్వలేదు. తాను నిద్రపోలేదు.

## వై.ఎస్.ఆర్ వర్ధంతి సందర్భంగా ఘననివాళ్లు



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,02(మన వార్త)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం స్వర్గీయ డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళిలు అర్పించించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ సేవలను కొనియాడారు. ఆరోగ్య శ్రీ , ఫీజు రీఎంబర్స్మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ అనేక సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాలను గెలిచిన మహానేత అని కొనియాడారు. రాజకీయాల్లో ఆయన లేని లోటు తీరనిది అని అన్నారు. వారి ఆశయాల సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,18 వార్డ్ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి,సీహెచ్ జీతయ్య ముదిరాజ్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, నవీన్, రాజి రెడ్డి, విక్రమ్, గణేష్, గఫ్ఫార్, అజయ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## విజయవాడలో భారీ వర్షాలతో

### ప్రజలు అతలాకుతలం..




**మన వార్త** ముంచెత్తిన అతి భారీ వర్షాలపై అప్రమత్తంగా వ్యవహరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు మూసుకుని కూర్చోవడంతో విజయవాడలో మూడున్నర లక్షల మందికి పైగా వరదల్లో చిక్కుకుని విలవిల్లాడుతున్నారు. అతి భారీ వర్షాలు కురవడం.. కృష్ణా, ఉప నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో పల్లపు ప్రాంతాల ప్రజలను ప్రభుత్వం కనీసం అప్రమత్తం చేయలేదు. కృష్ణా నదికి భారీ వరద వస్తున్న సమయంలోనే బుడమేరు ఉప్పొంగింది. కృష్ణా వరద ప్రవాహం ఎగదన్నడంతో బుడమేరు కరకట్టలకు పలు చోట్ల గండ్లు పడ్డాయి. దీంతో బుడమేరు కరకట్ట తెగిపోతుందనే భయంతో వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ 11 లాకులను ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఎత్తేశారు. ఫలితంగా వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ లాకుల నుంచి బుడమేరు వరద విజయవాడ నగరాన్ని ముంచెత్తింది. అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం చేసి తగినంత నిధులు, సహాయ సామగ్రిని అందించాల్సిన సీఎం చంద్రబాబు తన కరకట్ట నివాసం వరదలో చిక్కుకోవడంతో దీని నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కార్యాలయాల్లో గడుపుతూ బస్సులో బస పేరుతో డ్రామాకు తెర తీశారు. సీఎం నివాసాన్ని వరద నుంచి కాపాడేందుకు దాదాపు 25 ట్రక్కుల ఇసుకను తరలించినా లాభం లేకపోవడంతో అధికారులు చేతులెత్తేశారు. మోటార్లతో నీటిని తోడాల్సి వచ్చిందంటే సీఎం ఇంట్లో పరిస్థితి ఎలా ఉందో ఊహించవచ్చు. చట్టాలను తుంగలో తొక్కి తాను నివాసం ఉంటున్న అక్రమ సౌధం కృష్ణా వరదలో మునిగిపోయిందనే వాస్తవాన్ని కప్పిపుచ్చుకునేందుకు సీఎం చంద్రబాబు విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో అర్ధరాత్రి పూట పర్యటన పెట్టుకున్నారు. వరద బాధితులకు సహాయం అందించడంలో నిమగ్నం కావాల్సిన అధికారులు సీఎం పర్యటిస్తుండడంతో ఆయన చుట్టూ చేరిపోయారు. దాంతో సహాయక చర్యలకు తీవ్ర విఘాతం ఏర్పడింది.

## ఉప్పర్ల అఖిల్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి ఆత్మ కమిటీ చైర్మన్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్2 (మన వార్త ప్రతినిధి)**
సుజాతనగర్ మండలం నిమ్మలగూడెం గ్రామ పంచాయతీ డెంగు మలేరియా విష జ్వరంతో ఉప్పెర్ల వెంకట్రాముల కుమారుడు చనిపోయారు ఉప్పెర్ల అఖిల్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలిని కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య గారు మాట్లాడుతూ గ్రామాలలో చికెన్ గునియా విష జ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ దోమల మందు గడ్డి మందు పిచికారి చేయడంలో అధికారులు మర్చిపోయారు గ్రామాల్లో ఇప్పటికైనా ప్రభుత్వ డాక్టర్లు సందర్శించి ప్రజల్ని కాపాడాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సాంబశివరావు సొసైటీ డైరెక్టర్ బండి అమృత రావు ఎక్స్ ఎన్ పి టి సి తుంకూర్ రాములు కనమల రాఘవులు బరగడ ముత్యం తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి సేవలు మరువలేనివి...



**– ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్...**
**సత్తుపల్లి, సెప్టెంబర్2(మనవార్త ప్రతినిధి )**
సత్తుపల్లి మాజీ ముఖ్యమంత్రి దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆ రూపం చెదిరిపోలేదు.రైతు బాంధవుడు, పేదల ఆరోగ్య ప్రదాత, పేద విద్యార్థుల విద్యా ప్రదాత,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరకాలం చెరిగిపోని సంతకం వైఎస్సార్ అని దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి మనకు భౌతికంగా దూరమై 15 ఏళ్లు అవుతున్నా ఆ జ్ఞాపకాలు చెరిగిపోలేదు,ఆ రూపం చెదిరిపోలేదన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎన్ ఎస్ యూ ఐ మరియు యువజన విభాగం నాయకులు , కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ తో మృతి చెందిన బాధిత కుటుంబానికి ప్రభుత్వ విప్ పరామర్శ



**వేములవాడ సెప్టెంబర్ 02 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ పట్టణం గాంధీనగర్ కు చెందిన వడ్లకొండ సంతోష్ క్యాన్సర్ వ్యాధితో చనిపోయిన వ్యక్తి కుటుంబాన్ని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, నాయకులు తోట రాజు, అబ్దుల్ రజాక్, కోయల్ కార్ మస్తాన్, వస్తాది కృష్ణ, సూగురి నాగభూషణం, కోలకాని రాజు, కొండా శేఖర్, ముంజ ఉమేందర్, తదితరులు ఉన్నారు.

## ఇల్లు కూలిపోయిన వృద్ధురాలికి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



**వేములవాడ సెప్టెంబర్ 02 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ మున్సిపల్ లో ఇటీవల విలీన గ్రామమైన తిప్పపూర్ లో వర్షానికి ఆదివారం గసికంటి ఎల్లవ్వ ఇల్లును కూలిపోయింది. నేడు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ 50, 000 రూపాయలను చెక్కును అందజేశారు. అంతే కాకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. నిరుపేద అవ్వకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భరోసాకల్పించారు. అండగా ఉంటానని అన్నారు.

## వివిధ కాలనీలలో పర్యటించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 2 మన వార్త ప్రతినిధి అంతోని:** మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని గత ఐదు రోజులు నుంచి భారీ వర్షాలు పడటంతో అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి లోతుకుంట కుమ్మరి బస్తి లో విద్యుత్ పునరుద్ధరణ పనులను పరిరక్షించారు. బిహెచ్ఈఎల్ కాలనీ. ప్రశాంత్ నగర్. రాంనగర్ సంబంధిత అధికారులతో టి ఎస్ ఎస్పీడీసీఎల్ మరియు జిహెచ్ఎంసి అధికారులు బీఆర్ఎస్ నాయకులు మల్లేష్ గౌడ్.ప్రేమ్.యాదగిరి. జి. సాజిత్.పాల్గొన్నారు.

## అలుగుపారుతున్న చెరువులు...

**– మత్స్యకారుల సందడి..**



**–శంకరపట్నం,సెప్టెంబర్02(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు కుంటలు నిండుకుండలా మారి వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.ఎగువ నుండి వస్తున్న భారీ వరదకు ముత్తారం రామసముద్రం చెరువు ఉద్ధృతంగా అలుగుపారుతుంది.ఈ వరద అర్కండ్ల లోలెవల్ వాగు నుండి ప్రవహిస్తుండటంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి.ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పందించి హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని అర్కండ్ల గ్రామస్తులు కోరుతున్నారు.మొలంగూర్ పరిధిలోని చింతలపల్లి శివారులో చింతల చెరువు అలుగుపారుతుంది.ఇదిలా ఉండగా చెరువు అలుగులో,కేశవపట్నం వాగులో మత్స్యకారుల సందడి నెలకొంది.చెరువులు కుంటలోకి బారీగా వరద నీరు వచ్చి చేరడంతో పంటపొలాలు నీట మునిగిగాయి.విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజాప్రతినిధులు,అధికారులు, పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వై ఎస్ ఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకుడు



**ఇల్లందకుంట : సెప్టెంబర్ 02 : ( మన వార్త ప్రతినిధి )**
సోమవారం రోజున ఇల్లందకుంట మండల కేంద్రంలో డి సి సి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ మరియు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు యొక్క ఆదేశాలతో వంగ రామకృష్ణ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా 18 గ్రామాల కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసి వైఎస్ఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సంధర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ మాట్లాడుతు వైఎస్ఆర్ రాజశేఖర్ ప్రజా క్షేత్రంలో ఓటమి ఎరుగని నేతగా జన హృదయాలను గెలుచుకునీ నేటికీ ప్రజలకు దూరమై 15 ఏళ్ళు నడిచాయి. ఈ కార్యక్రమంలో డి సి సి సెక్రటరీ గూడెపు సారంగపాణి, బిసి సెల్ అధ్యక్షులు అరెల్లి రమేష్ గౌడ్ ,మహిళా నాయకురాలు మానస కాంగ్రెస్ నాయకులు మహిపాల్ యాదవ్,దంసాని తిరుపతి , మంకు ఐలయ్య,మేకల సురేష్ ,ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి,మర్రి వీరారెడ్డి,గడ్డి శ్రీనివాస్,సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, గుడేపు ఓదెలు,ముద్రబోయిన రాములు,ముడేడ్ల రమేష్ ,మధన్ రావు, జెలెందర్ రెడ్డి కుమారస్వామి,రాజేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్, ఎండి రఫీ ,సుధాకర్ రెడ్డి, రెడ్డీ సారంగం,భోగం చిరంజీవి,రమేష్,బండి మల్లయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు శ్యామ్,సుమన్,రాజు ఎన్ ఎస్ యు ఐ నాయకుడు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## వై.యస్. రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి...



**మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 2 మన వార్త ప్రతినిధిఅంతోని :** విశ్వసనియత జాగృతం ధైర్యం కరుణ ఆపేక్ష ఈ 5 లక్షణాలు కలిగిన సుపరిపాలకుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై.య స్. రాజశేఖర్ రెడ్డి ప్రగతి కోసమే జీవించిన నాయకుడు ప్రజల కోసమే బతికిన వాడు, చరిత్రమార్చిపోలేని, జనం గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన పేరు వై.యస్.ఆర్. సంక్షేమనికి కొత్త నిర్వచనం ఇచ్చి పేద వాడి జీవితానికి భరోసా ఇచ్చి, తెలుగు ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసిన ప్రజల కోసం పుట్టి, ప్రజల పక్షాన నిలిచి, ప్రజలతో కలసే పయన%శీ%లోనే అశువులు బాసిన అందరిబంధువు,అమరు డు దివంగత మహనేత, వై.యస్. రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి, గద్దర్ అభిమానుల సంఘం %డ% ఆల్వాల్ కాంగ్రెస్ పార్టీ ( ఏ ) బ్లాక్ పక్షాన హృదయ పూర్వకమైన ఘనమైన నివాళులుఅర్పించారు.సి. యల్. యాదగిరి, అధ్యక్షులు, గద్దర్ అభిమానుల సంఘం. కే.డీ. రమేష్, ఉపధ్యక్షులు,అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ, ఆర్.చంద్రశేఖర్ పిసిసి డెలిగేట్, తోట లక్ష్మీకాంత్ రెడ్డి.మల్కాజ్గిరి నియోజకవర్గం ఇంచార్జ్, షేక్ ఆఫ్సార్ బాయి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,ఎన్.అశోక్ రెడ్డి,కన్వీ నర్,ఆల్వాల్ సర్కిల్, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,02(మన వార్త)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం127 డివిజన్ రంగ రెడ్డి నగర్ లోని ఇందిరానగర్ కి చెందిన నాగరాజు గత కొన్నిరోజులుగా తలకు గాయం అయి నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ.2,50,000/- (రెండు యాభై వేల రూపాయలు) ఎల్ఓసీ పత్రాలను నాగరాజు కుటుంబ సభ్యులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో 127 డివిజన్ అధ్యక్షులు శివ కుమార్, 130 డివిజన్ ఎస్ శ్రీధర్ రెడ్డి, హరికిరణ్, భాస్కర్ రెడ్డి, కరణ్,మధుసూదన్ రెడ్డి, వెంకటేష్,సోమయ్య, జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ సాయి మానవసేవ చారిటబుల్ ఆశ్రమంలో పుట్టినరోజు వేడుకలు



**–ప్రతి ఒక్కరూ ఆశ్రమంలో పుట్టినరోజు, వివాహ వేడుకలు జరుపుకునే అవకాశం ఏర్పాటు**
**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 02( మన వార్త ప్రతినిధి):**కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలంలోని శ్రీరామ సాయి మానవసేవ చారిటబుల్ ఆశ్రమ కార్యదర్శి బచ్చు శివకుమార్ పుట్టినరోజు వేడుకలు ఆశ్రమంలో అందరి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ్రమంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ కమిటీ వారు మాట్లాడుతూ ఇల్లంతకుంట, జమ్మికుంట మండల ప్రజలు మీ మీ పుట్టినరోజు వేడుకలు, పెళ్లిరోజు వేడుకలు శ్రీరామ సాయి మానవసేవ చారిటబుల్ ట్రస్ట్ (వృద్ధాశ్రమం) ఇల్లంతకుంట ఆశ్రమంలో జరుపుకునే వీలు కల్పించామని తెలిపారు . ఆశ్రమ కార్యదర్శి బచ్చు శివకుమార్ పుట్టినరోజు సందర్భంగా వేడుకలను ఆశ్రమములో పుట్టినరోజు వేడుకలు జరిపి మొదలుపెట్టి ఆశ్రమంలోని వృద్ధులకు పళ్ళు, బిస్కెట్ల తోపాటు ఆడవారికి చీరలు, మగవారికి లుంగీలు పంపిణీ చేశారు అన్నారు. అదేవిధంగా ఆశ్రమానికి 2,100 /- రూపాయలు చెల్లించారు అని అన్నారు . ఇక్కడ ఉన్న వృద్ధులకు మీరు ఏ రోజున అయితే పుట్టినరోజు మరియు పెళ్లిరోజు జరుపుకుంటారో 2,100/- రూపాయలు చెల్లించి మీ కుటుంబ సభ్యులు కూడా వారితో కూర్చొని భోజనం చేయవచ్చని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం వలన నేటి తరానికి సేవా కార్యక్రమాలపై ఆదర్శంగా నిలవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ కమిటీ, సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## ఉల్వనూరు రాళ్లవాగు బ్రిడ్జిని అధికారుల బృందంతో పరిశీలించిన ఎమ్మెల్యే



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 2 (మన వార్త ప్రతినిధి )**
పాల్వంచ మండలం మందరకలపాడు, ఉలవనూరు గ్రామాల మధ్య గల రాళ్లవాగు బ్రిడ్జిని అధికారుల బృందంతో పరిశీలించినస్థానిక కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వారితో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అధికారులు తాసిల్దార్ వివేక్, ఎంపీడీవో కే విజయభాస్కర్ రెడ్డి, ఎంపీఓ బి నారాయణ, ఇరిగేషన్ దేవదాస్ రాథోడ్, ఎలక్ట్రిసిటీ డి.ఈ నందయ్యా, ఏ.ఈ రవీందర్, పి.ఆర్.డి.ఈ రామకృష్ణ, ఆర్.అండ్.బి. డి నాగేశ్వరరావు, ఇరిగేషన్ డి.ఈ చంద్రశేఖర్,అగ్రికల్చర్ ఏవో. పి శంభో శంకర, ఏఈఓ సిహెచ్ శాంతి, పాల్వంచ రూరల్ ఎస్.ఐ బి.సురేష్, ఫారెస్ట్ ఎఫ్ఎస్ఓ ఎస్ కృష్ణయ్య, వారితో పాటు నాయకులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం,టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, అడుసుమిల్లి,సాయిబాబా,విసంశెట్టి పూర్ణ, మాజీ జెడ్పిటిసి సభ్యులు వాసు, కాంగ్రెస్ పార్టీ పట్టణ, జిల్లా నాయకులు ముత్తయ్య, అధ్యక్షులు నూకల రంగారావు, వైఎస్ గిరి ,నాగేశ్వరరావు, ఎస్ ఏ రెహమాన్, శనిగారపు శ్రీనివాసరావు, ఏఐటియుసి సుధాకర్, ఆదినారాయణ, వేములపల్లి శ్రీను, మాజీ సర్పంచ్ వాసు, లాల్ పాషా, అన్నారపు వెంకటేశ్వర్లు

## మంజునాధ పంక్షన్ హాల్ పక్క నుండి వెళ్లడానికి కల్వర్టు నిర్మాణం చేయించాలి



**–సోమవారం రైతుల ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు...**
**వేములవాడ, సెప్టెంబర్ 02 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ దాదాపు 100 సంవత్సరాల క్రితం నుండి మారుపాక, సుద్దాల, మంగళ్లపల్లి మరియు పోలాల వద్దకు వెళ్లడానికి బండ్లబాట ఉండేదని పుస్తుతం దారి లేకుండ మాజీ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్ బాబు వెళ్లడానికి వీలు లేకుండా చుట్టు ప్రహరి గోడ నిర్మాణం చేశాడని పుస్తుతం పట్టణంలోని మంజునాథ్ ఫంక్షన్ హాల్ పక్క నుండి వాగులోంచి పోలాల వద్దకు వెళ్లి వ్యవసాయం చేసుకుంటున్నామని, వర్షకాలం, వరికోతలు సమయంలో వాగు వచ్చినప్పుడు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మంజునాథ్ ఫంక్షన్ పక్క నుండి పోయె దారి వాగులో కల్వర్టు నిర్మాణం చేయించి రైతుల ఇబ్బందులను తొలగించాలని కోరారు.

# తెలుగు ప్రజల ఆరాధ్యుడు వైయస్సార్



**-: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్. సెప్టెంబర్ .02 . (మన వార్త ప్రతినిధి ).**

తెలుగు ప్రజల ఆరాధ్యుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈరోజు స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో సుస్థిరమైన స్థానం ఏర్పాటు చేసుకున్నారని, రాజీవ్ ఆరోగ్యశ్రీ. ఇందిరమ్మ ఇండ్లు లాంటి ఎన్నో చారిత్రాత్మకమైన పథకాలను తెచ్చి, పేదల ప్రజలు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశారని వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలను ఆయన కొనియాడారు. ఉన్నత వర్గాల వారికే పరిమితమైన ఇంజనీరింగ్ , మెడికల్ లాంటి కోర్సులను నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వమే ఫీజులు చెల్లించి ఎందరో ఇంజనీర్లను మరియు డాక్టర్లను తయారు చేసిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కే చెల్లిందని ఆయన స్పష్టం చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగింపుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రైతుల యొక్క సంక్షేమానికి విద్యార్థుల యొక్క అభ్యున్నతికి కృషి చేస్తున్నాం అని, యువతకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి , విద్యార్థులకు నాణ్యమైన నైపుణ్యాలు అందించి, ప్రపంచానికి నైపుణ్యం కలిగిన యువతను అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన రూపా యలతో

## ఎస్సీ కాలనీల్లో పనులు చేపట్టాలి...



**-కార్యాచరణ ప్రణాళికను సిద్ధం...**

**-ఇంజినీరింగ్ అధికారులకు ఎమ్మెల్యే:డా. కవ్వంపల్లి ఆదేశం...**

**శంకరపట్నం,సెప్టెంబర్ 02(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీల్లో రోడ్లు,డ్రైనేజీ పనులు చేపట్టేందుకు వీలుగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. నియోజకవర్గానికి ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన పది కోట్ల రూపా యలతో ఎస్సీ కాలనీల్లో పనులు చేపట్టాలని,ఇందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికను వెంటనే తయారు చేయాలని కోరారు. షెడ్యూల్డ్ కులాల సామాజిక-ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక రూపొందిం చిందన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను వందశాతం పూర్తి స్థాయిలో వెచ్చించి పనులు పూర్తి చేయాలని, తద్వారా ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించడానికి వీలుగా చిత్తశుద్ధితో పని చేయాలని ఆయన అధికారులను కోరారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ డిప్యూటీ ఇంజినీర్లు రవి ప్రసాద్, మంజుభార్గవి,ఏఈలు సురేందర్ రెడ్డి (తిమ్మాపూర్), వెంకన్న(మానకొండూర్), మల్లేశం (శంకరపట్నం), స్నేహజ్యోతి (గన్నేరువరం), సమ్మయ్య ( బెజ్జంకి),అజహర్ (ఇల్లంతకుంట) తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ పరమేశ్వరి టివి ఎస్ షో రూమ్ లో నూతన ఆవిష్కరణ



**వేములవాడ టౌన్, సెప్టెంబర్ 02 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో నూతనంగా ఏర్పాటు చేసిన పరమేశ్వరి టివి ఎస్ షో రూమ్ వారి ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన జుపిటర్ నూతన టేక్నాలజి టు వీలర్ వాహనాలను షో రూమ్ ప్రోప్రేటర్స్ మోటూరి మధు, మోటూరు ప్రవీణ్ ఆవిష్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో షో రూమ్ స్టాఫ్ పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైయస్సార్ వర్ధంతి వేడుకలు



**వేములవాడ సెప్టెంబర్ 02 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకులాభారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈరోజు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకులాభరణం శ్రీనివాస్ మాజీ సర్పంచులు సోదినేని కర్ణాకర్ సామ తిరుపతిరెడ్డి జైపాల్ రెడ్డి మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం ఎస్సీ సెల్ అధ్యక్షులు రొండి రాజు బిసి సెల్ అధ్యక్షులు వంగపల్లి మల్లేశం, లింగంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సామ కవిత తిరుపతిరెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు మానుపాటి పరశురాం బత్తిని ఎల్లాగౌడ్ సోషల్ మీడియా చిలుక ప్రభాకర్ గ్రామ శాఖ అధ్యక్షులు శంకర్ సురేష్ జాగరి సురేష్ శంకర్ హరినందన్ రెడ్డి రామ్ రెడ్డి శ్రీనివాస్ చింతకోటి రాజు రణధీర్ సంపత్ శ్రీకాంత్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# భామన్ చెరువు కబ్జాలు పరిశీలించిన ఇరిగేషన్ ఈ ఇ భీమ్



**పటాన్ చెరువు సెప్టెంబర్ 02 (మన వార్త ప్రతినిధి):** జిన్నారం మండలం మాదారం గ్రామంలోని భామన్ చెరువు ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్ల పరిధిలో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేసారంటూ వెల్లువెత్తిన ఫిర్యాదుల మేరకు ఇరిగేషన్ ఈ ఇ భీమ్ , డి ఇ రామస్వామి, ఏ ఇ దిలీప్ లతో కలిసి భామన్ చెరువును పరిశీలించారు అనంతరం నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కాంపౌండ్ వాల్ ను కూల్చేయమని ఆదేశాలు జారీ చేశారు, జిన్నారం తహశీల్దారుతో ఫోన్లో మాట్లాడి భామన్ చెరువు ఆక్రమణలను ఇరిగేషన్ అధికారుల సహకారంతో తొలగించమని తెలిపారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



**-రాష్ట్రంలో సామగ్ర కులగణన చేపట్టి....**

**మహబూబ్ నగర్. సెప్టెంబర్ .02. (మన వార్త ప్రతినిధి ).**

మహబూబ్నగర్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ రాష్ట్రంలో అన్ని కులాలను లెక్కించాలి ఎవరి కులం ఎంతో వారికి అంత వాటా కేటాయించాలి కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలి

బీసీలకు నామినేటెడ్ పదవులలో 50% కేటాయించా.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ, ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమంలో భాగంగా నేడు మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ముందు బైఠాయించి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్యని తెలంగాణకు తీసుకొచ్చి కామారెడి బహిరంగ సభలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రిజర్వేషన్లు పెంచుతామని కామారెడ్డి డిక్లరేషన్ చేశారు, కానీ నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచినప్పటికీ కుల గణన చేస్తామని చెప్పి అసెంబ్లీలో తీర్మానం చేశారు, 150 కోట్ల బడ్జెట్ రిలీజ్ చేశారు కానీ కులగణన ను మాత్రం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన కాలయాపన చేస్తున్నది, కావున తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీలు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారంగా 42% రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని డిమాండు చేస్తున్నాం.

# వరద ముంపు బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 2( మన వార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం ఉలవనూరు గ్రామంలో వరద ముప్పు బాధితులను పరామర్శించి వారికి అందే సాయన్ని త్వరగా అందే విధంగా చూస్తారని అదేవిధంగా అధికారులను పూర్తయి సమీక్ష జరిపి జరిగిన నష్టాన్ని పూర్తిస్థాయిలో అంచనా వేయాలని అధికారులతో పాటు గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులకు ధైర్యాన్ని కల్పించిన స్థానిక కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వారితో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా,అధికారుల బృందం తాసిల్దార్ వివేక్, ఎంపీడీవో కే విజయభాస్కర్ రెడ్డి, ఎంపీఓ బి నారాయణ, ఇరిగేషన్ దేవదాస్ రాథోడ్, ఎలక్ట్రిసిటీ డి ఈ నందయ్యా, ఏ ఈ రవీందర్, పి ఆర్ డి ఈ రామకృష్ణ, ఆర్ అండ్ బి డి నాగేశ్వరరావు, ఇరిగేషన్ డి ఈ చంద్రశేఖర్,అగ్రికల్చర్ ఏవో. పి శంభో శంకర, ఏఈఓ సిహెచ్ శాంతి, ఎస్సై బి సురేష్, ఫారెస్ట్ ఎఫ్ఎస్ఓ ఎస్ కృష్ణయ్య, వారితో పాటు నాయకులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం,టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, అరసవిల్లి సాయిబాబా, విసం శెట్టిపూర్ణ, వైఎస్ గిరి ,నాగేశ్వరరావు, ఎస్ ఏ రెహమాన్, శనిగారపు శ్రీనివాసరావు, ఏఐటియుసి సుధాకర్, ఆదినారాయణ, వేములపల్లి శ్రీను, మాజీ సర్పంచ్ వాసు, లాల్ పాషా, అన్నారపు వెంకటేశ్వర్లు,

# ఓటర్ జాబితాను సమగ్ర విచారణ చేసి నకిలీ ఓట్లను తొలగించాలని ఫిర్యాదు..



**జమ్మికుంట, సెప్టెంబర్ 02(మన వార్త ప్రతినిధి):**

నకిలీ ఓట్లను సవరించాలని బిజేపి నాయకురాలు కంకణాలు రమాదేవి తెలంగాణ ఎలక్షన్ కమీషన్ వార్డు లోని డూప్లికేట్, ఫేక్ ఓట్ల గురించి వినతి పత్రాన్ని అందజేశారు. అదే విధంగా జమ్మికుంట తహసీల్దార్ ,రెవెన్యూ డివిజనల్ అధికారి కి, కలెక్టర్ కరీంనగర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. జమ్మికుంట మున్సిపాలిటీ లోనీ ఓటర్ జాబితాలో 178,181 బూత్(28 వ వార్డ్)లలో స్థానికంగా నివాసం లేని వారికి 5 నుండి 10 సంవత్సరముల క్రితం కిరాయి ఉండి వెళ్ళిన వారికి మరియు జమ్మికుంట చుట్టుపక్కల గ్రామాల బేతిగల్,వల్బాపుర్ ,మిర్జంపేట,కొండపాక,మడిపల్లి, హిమ్మత్ నగర్ మొదలైన గ్రామాల వ్యక్తులకు కూడా ఓటర్ జాబితాలో ఓట్లు ఉన్నాయని వీరందరూ వీరి గ్రామాలలో జరిగే ఎన్నికలతో పాటు జమ్మికుంట మున్సిపాలిటీలో జరిగే ఎన్నికలలో కూడా ఓటు హక్కు ను వినియోగిస్తూ 2 చోట్ల ఓట్లు వేస్తూ రాజ్యాంగ స్ఫూర్తి కి విరుద్ధంగా ఓటు హక్కును దుర్వినియోగం చేస్తున్నారని ఆమె తెలిపారు. 178,181 బూత్ లలో ఓటర్ జాబితా ను పరిశీలిస్తే ఒకే ఇంటి పైన అధిక ఓట్లు 10 కంటే ఎక్కువ నమోదు చేసి వున్నాయని , ఈ విషయాన్ని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పలు మర్లు దృష్టి తీసుకెళ్లినట్లు చెప్పారు. 2020 ఫిబ్రవరి 06 ద్వారా /2058/2018 ద్వారా ఓట్లను షిఫ్ట్ చేస్తాము అని అధికారులు తెలిపారు కానీ షిఫ్ట్ చేయలేదు,తొలగించలేదు మరల ఇప్పుడు కూడా యధావిధి గా ఓటర్ జాబితాలో ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం కూడా బీ ఎల్ ఓ లు కొత్త ఓటు నమోదు ప్రక్రియలో భాగంగా ఓటు నమోదు చేసుకున్నవారికి ఇంటి ఇంటికి వెళ్ళి విచారణ చేయకుండానే ఓటు హక్కును కల్పిస్తున్నారు. కావున ఓటర్ జాబితాను సమగ్ర విచారణ జరిపి, స్థానికంగా నివాసం లేని వారి ఓట్లు తొలగించాలని కోరారు.

# నారింజ ప్రాజెక్టును సందర్శించిన జిల్లా అధికారులు



**జహీరాబాద్, సెప్టెంబర్ 2( మన వార్త ప్రతినిధి):** సంగారెడ్డి జిల్లా ట్రైనీ కలెక్టర్ మనోజ్, రెవెన్యూ అడిషినల్ కలెక్టర్ మాధురి లు, స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి, తహసిల్దారు, నీటిపారుదల శాఖ డిప్యూటీ డివిజనల్ ఇంజనీరు, అసిస్టెంట్ ఇంజనీరు లతో కలిసి జహీరాబాద్ నియోజకవర్గం కొత్తుర్ బి గ్రామ పరిదిలో ఉన్న నారింజ ప్రాజెక్టును సందర్శించారు. ఇదిలా ఉండగా, వర్షాకాలంలో ప్రాజెక్టు నిండు కుండలా నిండగానే అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితర రాజకీయ నాయకులు పిక్నిక్ కు వచ్చినట్లు వచ్చి చూసి వెళుతారు తప్పా, ప్రాజెక్టు లీకేజిని అరికట్టడం కానీ, మరమత్తులు చేసి నారింజ నీరు నిలువ ఉండేలా, స్థానిక రైతులకు అవసరమయ్యే రీతిలో అభివృద్ధి చేసే దాఖలాలు కనపడుట లేదని స్థానిక రైతులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వాలు మారినా, ఎమ్మెల్యేలు మారినా, అధికారులు మారినా స్థానిక రైతు సమస్యల్లో మార్పు రావడం లేదని వాపోతున్నారు.

# ముదిరాజ్ ల జాతి కోసం అనేక పోరాటాలు చేసిన వ్యక్తి డా మౌటం కుమారస్వామి



**టీజేయు అధ్యక్షులు పెర్క రమాకాంత్ ...**

**-కమలాపూర్ లో ఘనంగా మౌటం కి సన్మానం...**

**కమలాపూర్ సెప్టెంబర్ 02 (మనవార్త ప్రతినిధి కళ్యాణ్)**

కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన డా మౌటం కుమారస్వామి ముదిరాజ్ ల జాతి ఐక్యత కు తను చేసిన సేవలను గుర్తించి ముదిరాజ్ మహాసభ హన్మకొండ జిల్లా అధ్యక్షులుగా ఎం కే ను నియమించారని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కమలాపూర్ మండల అధ్యక్షులు పెర్క రమాకాంత్ అన్నారు. టీజేయు ప్రెస్ క్లబ్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షులు డా,, మౌటం కుమారస్వామీ ముదిరాజ్ మహా సభ హన్మకొండ జిల్లా అధ్యక్షులు గా ఎన్నికైన సందర్భంగా టీజేయు సభ్యులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీజేయు మండల అధ్యక్షులు పెర్క రమాకాంత్ మాట్లాడుతూ ముదిరాజుల జాతి సమస్యల పై ఎన్నో పోరాటాలు చేసిన వ్యక్తి కుమారస్వామీ అని ఆయన గతం లో ముదిరాజుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో ఉద్యమాలు చేసారని ఆయన సేవలను కొనియాడారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గా ఉండి ఇటు విలేకరుల సమస్యల పై అటు ముదిరాజుల సమస్యలపై పోరాటం చేసే వ్యక్తి డా మౌటం కుమారస్వామీ.

# అక్రమ ఇసుక నిల్వల వేలం..



**జమ్మికుంట, సెప్టెంబర్ 02( మన వార్త ప్రతినిధి):**అకమంగా నిలువ ఉంచిన ఇసుక కుప్పలను స్వాధీనం చేసుకుని వేలం పాట వేసినట్లు మండల తాసిల్దార్ రమేష్ బాబు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. జమ్మికుంట మండలం తనుగుల గ్రామ శివారు శంభునిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పరిమళ కాలనీలో అక్రమంగా నిలువ ఉంచిన 1500 ట్రాక్టర్ల ఇసుక కుప్పలను స్వాధీనపరచుకొని మొత్తం ఒకేలాటుగా వేల వేసినట్లు తాసిల్దార్ తెలిపారు. వేలం పాటలో శంభునిపల్లె గ్రామానికీ చెందిన ఎన్ రమేష్ పాల్గోని యాభై మూడు లక్షలకు వేలం పాడి ఇసుకను దక్కించుకున్నట్లు తెలిపారు.

## నల్ల బ్యాడ్జీలు ధరించి విద్యుత్ ఉద్యోగుల నిరసన...

**శంకరపట్నం, సెప్టెంబర్02(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** నల్ల బ్యాడ్జీలు ధరించి విద్యుత్ ఉద్యోగులు విధులకు హాజరయ్యారు.తెలంగాణ విద్యుత్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ ఉద్యోగులు సోమవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వివాదాస్పదమైన జీవో ఆర్డర్ లను రద్దు చేయాలని, కాన్సిక్వెన్షియల్ సీనియార్టీని కొనసాగించాలని అన్నారు. ఆర్టిజన్ల డిమాండ్స్ కన్వర్షన్ సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలని పేర్కొన్నారు. విద్యుత్ జేఏసీ పిలుపుమేరకు ఈనెల 2వ తేదీ నుండి17వ తేదీ వరకు వివిధ రకాలలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు.ఈనెల 20న హైదరాబాదులో రాష్ట్రవ్యాప్తంగా నిరసన సభ చేపడుతున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ లైన్ ఇన్స్పెక్టర్ గుల్లి రవి, డివిజన్ జాయింట్ సెక్రెటరీ భూక్య రమేష్ నాయక్, ఆది బాబు, జాల రమేష్, సురేష్ పాల్గొన్నారు.

# జోహార్ వైఎస్ఆర్ జోహార్



**గంభీరావుపేట సెప్టెంబర్ 2 మన వార్త ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి గారి 19 వ వర్ధంతి ని మండల అధ్యక్షులు యుండి హమీద్ మరియు పట్టన అధ్యక్షులు పాపగారి రాజు గౌడ్ గారి అద్వార్యంలో ఘనంగా నిర్వహించారు, ఇ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్నారని రైతు బంధువుగా ఆపద్బాంధవుడుగా రైతుకు అన్ని విధాలుగా అండదండగా ఉంటూ మనోధైర్యాన్ని కల్పించిన మహానేత తన పాదయాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన వెంటనే రైతులకు రుణమాఫీ మరియు ఉచిత కరెంటు మహిళలకు పావుల వడ్డీ అదే విధంగా వైద్య సేవలు నిరుపేదలకు 108%ఽ%104 ఆరోగ్యశ్రీ జలయజ్ఞం ఫీజు రీయింబర్స్మెంట్ అభయ హస్తం రూపాయికే కిలో బియ్యాన్ని ఇచ్చి రాష్ట్ర పేదలకు అందించి ఓటమి ఎరగని జన నేతగా ప్రజల గుండెల్లో మహానేతగా నిలిచారు అంటూ,గారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు, ఇట్టి కారిక్రమానికి వీరితో పాటు , సొషల్ మీడియా (గౌరీ) శంకర్, యువనాకులు దేశెట్టి రాజశేఖర్, సినియర్ నాయకులు జంగం రాజులు ఎడబోయన ప్రభాకర్ రాజివీర్ నుస్రతుల్లా యదుల్లా తాహెర్, బంగ్లా రాజు గౌడ్, వేశాల వెంకటి లక్కం నాంపల్లి,గందాడపు శంకర్, మరియు తదీతరులు పాల్గొన్నారు,

## నాలుగవ రోజుకుచేరిన రిలే నిరాహారదీక్ష..




**జమ్మికుంట, సెప్టెంబర్ 02( మన వార్త ప్రతినిధి):**

ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని, అక్రమ నిర్మాణాన్ని కూల్చి కూల్చివేయాలని చేపట్టిన రిలే నిరాహారదీక్ష నాలుగవ రోజుకు చేరింది.జమ్మికుట మున్సిపల్ పరిధిలోని పాత మున్సిపల్ కార్యలయం ప్రక్కన ఉన్న (పెసర బండ)467 సర్వే నంబర్ లో తొమ్మిది గుంటలు ప్రభుత్వ స్థలం ఉన్నట్లు 2018 లో రెవెన్యూ అధికారులు నిర్ధారించారు. దీనికి అనుకొని వున్న పట్టా భూమిని కలుపుకొని ప్రభుత్వ స్థలాన్ని కలుపుకొని ప్రహరి నిర్మించారు. ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని స్థల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అక్బర్ పాషా,సీనియర్ సోషల్ వర్కర్ గుర్రపు మహేంద్రనాద్ తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన రిలే నిరాహారదీక్ష నాలుగవ రోజుకు చేరింది.ప్రభుత్వ స్థలమైన సర్వే నంబర్ 467 కు సంబంధించిన (పెసరు బండ) ప్రభుత్వ స్థలంను కొందరు కబ్జా చేసి సర్వే నంబర్ 654 పట్టాగా మార్చారని ఆవేద వ్యక్తం చేశారు.అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా కోరులనుండి రక్షించాలని డిమాండ్ చేశారు.లేని యెడల రిలే దీక్ష ను ఆమరణ నిరాహారదీక్షకు పునుకుంటామని హెచ్చరించారు.దేవి నాగమణి, శైలజ,అజ్మత్,మనీషా, బీ జె పి నాయకురాలు కంకణాలు రమాదేవి మద్దతు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులను నెలకొల్పిండి



**–ఆకుల రాజేందర్**

**జమ్మికుంట, సెప్టెంబర్ 02( మన వార్త ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్రంలో కాలుష్య రహిత రాష్ట్రంగా మారాలంటే మన అందరం మట్టి వినాయకులను నెలకొల్పి పర్యావరణాన్ని రక్షించాలనిహిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు బీ జె పి జిల్లా నాయకులు ఆకుల రాజేందర్ తెలిపారు.దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మరియు వినాయక మండపాలలో పరిశుభ్రత వాతావరణం ఉంటుందని ఆ వినాయక నిమజ్జ అనంతరం అట్టి మట్టిని పంట పొలాలలో వాడుకోవచ్చని మట్టి వినాయకులను ప్రోత్సహిద్దాం, పర్యావరణన్ని కపాడుదా%శీ% అని తెలిపారు.

## విద్యుత్ ఉద్యోగులు నల్ల బడ్జీలతో నిరసన..




**జమ్మికుంట, సెప్టెంబర్ 02( మన వార్త ప్రతినిధి):**

తెలంగాణ విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు జమ్మికుంట సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షులు మారేపల్లి,సంజీవరావు సీనియర్ నాయకులు తలగంప రాములు, సబ్ ఇంజనీర్ శనిగరపు సౌమ్య,రౌతు మోహన్, లింగాల కనకయ్య ,దొడ్డే భాస్కర్ ,కోడం రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఓటులేని ప్రతి ఒక్కరు బిఎల్వోల వద్ద ఓటు హక్కునమోదు చేసుకోవాలి...



**–ఎంపీడీవో: కృష్ణ ప్రసాద్**

**శంకరపట్నం,సెప్టెంబర్ 02 (మన వార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**

ఓటు లేని ప్రతి ఒక్కరూ బిఎల్వోల వద్ద ఫామ్ 6ద్వారా కొత్త ఓటు కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ అన్నారు. సోమవారం కేశవపట్నం రైతువేదికలో బిఎల్వోలు, పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రతి గ్రామపంచాయతీలో ఓటర్ లిస్టు చాలా జాగ్రత్తగా తయారు చేయాలని అన్నారు. పంచాయతీలలో ఓటర్ లిస్టు ఏ విధంగా తయారు చేస్తున్నారో బిఎల్ఓ లను అడిగి తెలుసుకున్నారు.ప్రతి వార్డులో 650 ఓట్ల కంటే అదనంగా ఎక్కువ ఉంటే మరొక కొత్త వార్డు ఏర్పాటు చేయాలని అన్నారు.ఒక కుటుంబం సంబంధించి ఓట్లన్నీ ఒకే దగ్గర వచ్చే విధంగా ఓటర్ లిస్ట్ తయారు చేయాలని సూచించారు.ఈనెల 6న అన్ని గ్రామ పంచాయతీలలో ముసాయిదా ఓటరు జాబితా ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.7వ తేది నుండి 13తేది వరకు గ్రామస్థాయిలో ఓటర్ లిస్టు పైన అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని, 21న ఫైనల్ జాబితా తయారవుతుందని అన్నారు. అయినా ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేంతవరకు కూడా కొత్త ఓటర్ల చేరిక జరుగుతూ ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ కాసగోని ప్రభాకర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు బిఎల్వోలు పాల్గొన్నారు.

# కొరపల్లి గ్రామములో వైద్య శిబిరం..




**జమ్మికుంట, సెప్టెంబర్ 02( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొరపల్లి గ్రామములో డాక్టర్ హిమబిందు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 62మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు .ముగ్గురు జ్వర పీడితులను గుర్తించి, వారి రక్త పూతల నమూనాలను సేకరించి వైద్య పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. ముగ్గురికి ఆర్ డీ టి కిట్స్ ద్వారా పరీక్షలు చేశారు. అదేవిధంగా జమ్మికుంట లోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో డాక్టర్ మహొన్నత పటేల్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించి, 52 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఇద్దరు విద్యార్థులకు మలేరియా కిట్స్ ద్వారా మలేరియా జ్వర పరీక్షలు చేశారు. కొరపల్లి గ్రామములోని ప్రజలకు మరియు హాస్టల్ లోని విద్యార్థులకు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హిమబిందు, డాక్టర్ మహొన్నత పటేల్, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏ ఎన్ ఎం లు రజిత, మంజుల, కె. రజిత, హాస్టల్ ప్రిన్సిపాల్ లచ్చయ్య, ఆశా కార్యకర్తలు ఇందిరా, రాజేశ్వరి, సంధ్య మరియు గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దాడి చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి



**హన్మకొండ సెప్టెంబర్ 2(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్)**:వి 6 కెమెరా మెన్ దశరత్ పై కాజిపేటలో మద్యం మత్తులో ఉన్నవారు దాడి చేయడం పై తీవ్రంగా ఖండిస్తున్నామని యూత్ కాంగ్రెస్ నాయకులు కల్లూరి పవన్ అన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి గతంలో కూడా జర్నలిస్ట్ లు పై దాడి జరగడం జరిగింది. హనుమకొండ లో పోలిసులు నైట్ పెట్రోలింగ్ పెంచాలి ముక్యంగా హన్మకొండ బస్టాండ్ ఏరియా, కాజిపేట్ రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో రాత్రి పూట పోలీస్ పెట్రోలింగ్ పెంచి ఇలాంటి అల్లరి మూకలు పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కోరడం జరిగింది.

## భద్రత, బందోబస్తు కొరకే గణేష్ మంటపాల ఆన్లైన్ నమోదు విధానం




**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 02 . (మన వార్త ప్రతినిధి )**

గణేష్ మండప నిర్వాహకులు పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని పోలీసు వారికి సహకరించాలని జిల్లా ఎస్.పి. .డి.జానకి ఐ.పి.ఎస్. పేర్కొన్నారు అప్లికేషన్ నమోదు చేయుటకు వాడవలసిన లింక్ **https:policeportal.tspolice.gov.in/index.**వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్ సోమవారం అబేడ్కర్ కళాభవన్ నందు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు ఇతర విభాగాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు శాఖ వారు రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ మరియు మండపంనకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిందని అని, ఈ యొక్క సమాచారం ద్వారా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందని , ఆన్ లైన్ ఇన్ఫర్మేషన్ కు ఎటువంటి రుసుము లేదని ఎస్పీ తెలిపారు. మండపాల చుట్టు సీరియల్ బబ్బులతో డెకరేషన్ చేయకూడదు. మందపాల వద్ద టపాకాయలను ఇతర మందుగుందు సామాగ్రిని ఉంచరాదు.ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పద్మ, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మున్సిపల్ కమిషనర్, ఎలక్ట్రికల్ **DE** అనంతయ్య, **DSP** వెంకటేశ్వర్లు, వర్టికల్ **DSP** సుదర్శన్, **VHP**యాదిరెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో రెండు పాడి గేదెలు మృతి



**హసన్ పర్తి సెప్టెంబర్ 2(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్)**:విద్యుదాఘాతంతో రెండు పాడి గేదెలు మృతి చెందాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం వంగపహడ్ గ్రామానికి చెందిన రైతు నరిగే కుమారస్వామి చెందిన రెండు పాడి గేదెలు గురువారం గ్రామ శివారులో మేత మేస్తూ, తెగిపడి ఉన్న విద్యుత్ తీగలు తాకి విద్యుదాఘాతంతో అక్కడిక్కడే మృతి చెందాయి. ఈ రెండు గేదెల విలువ రూ. 1.20లక్షలు ఉంటుందని రైతు తెలిపారు. ప్రభుత్వం స్పందించి రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.

# బ్యాండ్ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



**హసన్ పర్తి సెప్టెంబర్ 2(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):** బ్యాండ్ వాయిద్య కళాకారులు సరైన ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం సంక్షేమ పథకాల్లో తమకు ప్రాధాన్యం ఇచ్చి ఆదుకోవాలని బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షుడు జునుగరి దుర్గయ్య, మండల అధ్యక్షుడు సుధాకర్ డిమాండ్ చేశారు. బ్యాండ్ వాయిద్య కళాకారుల మండల కమిటీని ఆదివారం హసన్ పర్తిలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఇందులో గౌరవ అధ్యక్షుడిగా జునుగరి దుర్గయ్య, మండల కమిటీ అధ్యక్షుడిగా ఎస్టీ సుధాకర్, ప్రధాన కార్యదర్శి ఆర్.సదానందం, సభ్యులుగా ఈ.కట్టయ్య, చంద్రమొగిలి, ఐలయ్య, కుమారస్వామి, తదితరులు ఎన్నికయ్యారు. ప్రభుత్వం బ్యాండ్ వాయిద్య కళాకారులను ఆదుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**-తుమ్మేటీ సమ్మి రెడ్డి.**

**జమ్మికుంట, సెప్టెంబర్ 02( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వర్షపాతం ఎక్కువగా నమోదు కావడం తో జమ్మికుంట మండల గ్రామీణ ప్రాంతాలకు చెందిన రైతులు,కార్మికులు, యువకులు బావుల వద్దకు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మి రెడ్డి కోరారు. జమ్మికుంట మండలంలోని పలు గ్రామాలో మానేరు పరివాహక ప్రాంతం ఉన్నందువలన వరద నీరు ఎక్కువగా వస్తుందని సూచించారు. ఈ వర్షాలు ఇంకా మూడు రోజులు వుంటాయని వాతావరణ శాఖ తెలిపిందని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతంలో రైతులు తగు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువుల కాపరులు, గొర్ల కాపరులు నీటిమట్టన్ని అవగాహన చేసుకుని వారు ఆయా ప్రాంతాల్లో సంచరించాలని, మత్స్యకారులు చెరువులో చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. ముఖ్యంగా కరెంటు స్తంభాల వద్ద కూడా వాహనాలు నిలుపరాదని, స్తంభాలను తాకరాదని తెలిపారు. పాత గృహాలు, గుణ పెంకుటిల్లు వర్షాలకు నాని కూలిపోయే ప్రమాదాలు వున్నాయని, వర్షాలు కురిసే సమయంలో అలాంటి గృహాలలో ప్రజలు ఉండకుండా జాగ్రత్త పడాలని సూచించారు.

## కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తే చట్టరీత్యా శిక్షార్హులు అమీన్పూర్ తహసిల్దార్



**-ఐలాపూర్ సర్వేనెంబరు 1 నుండి 220 వరకు కోర్టు పరిధిలో ఉన్న భూముల భూ స్వరూపము మార్చొద్దు...**

**-కోర్టు ఉత్తర్వులను అనుసరించాలి ...**

**-ఉల్లంఘిస్తే చట్టరీత్యా శిక్షార్హులు...**

**అమీన్పూర్ : సెప్టెంబర్ 2 ( మన వార్త ప్రతినిధి ):** అమీన్పూర్ తహసిల్దార్ రాధ పత్రికా ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా అమీన్పూర్ మండలంలోని ఐలాపూర్ గ్రామంలోని సర్వే నంబరు ఒకటి నుండి 220 వరకు ఉన్నటువంటి భూములు కోర్టు పరిధిలో ఉన్నందున ఆక్రమించుటకు,భూ స్వరూపాన్ని మార్చడం గాని చేయవద్దని ఈ భూముల విషయంలో కోర్టు ఉత్తర్వులను అనుసరించి నడుచుకోవాలని లేనిచో చట్టపరంగా శిక్షార్హులుఅవుతారని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

## ప్రభుత్వ నిషేధిత అంబర్,గుట్కాల పై టాస్క్ ఫోర్స్ దాడులు



**సెప్టెంబర్ 2 (మనవార్తప్రతినిధి):** మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహబూబ్నగర్ నుండి చిత్తనూర్ వెళ్తున్న కారులో అక్రమంగా ప్రభుత్వ నిషేధిత అంబర్ జార్ధ, గుట్కా ప్యాకెట్లను తీసుకెళు తుండగా పెద్ద చింతకుంట గ్రామ శివారులో పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్, మరికల్ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకొని విచారించగా అతని పేరు ఏల్లూరు నూతన్, సత్యనారాయణ వ్యక్తి అని అట్టి గుట్కాల విలువ 98,505/- రూ. ఉ ంటుందని మరికల్ పోలీస్ స్టేషన్ కు తరలించి ఎల్లూరి నూతన్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్సై మురళి తెలిపారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి...



**వరంగల్ సెప్టెంబర్ 2(వరంగల్ మనవార్తప్రతినిధి):** వరంగల్ పోచమ్మ మైదాన్ జంక్షన్ నందు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి. సందర్భంగా జన్ను శ్రీనివాస్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు మరియు సందర్భంగా పండ్ల పంపిణీ చేయడం జరిగినది ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి సంక్షేమ పథకాలు మహోన్నతమైనవి పేద ప్రజల సంక్షేమం కోరే నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ని అని ఈసందర్భంగా మాట్లాడారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోర్ డ్రిల్లింగ్ ప్రారంభించిన గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



**గండిడ్. సెప్టెంబర్ 02. (మన వార్త ప్రతినిధి ).** గండీడ్ మండల కేంద్రములో నీటి ఎద్దడి ఉన్నందున పరిగి ప్రజల ఆపద్బాంధవుడు వికారాబాద్ డిసిసి అధ్యక్షుడు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి నిధుల నుండి సోమవారం బోర్ డ్రిల్లింగ్ ప్రారంభించిన గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుజితేందర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యుడు బాలయ్య, మాజీ సర్పంచ్ బోయిని గోపాల్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ పులిందర్ రెడ్డిగువ్వల వెంకటయ్య రిటైర్డ్ టీచర్ నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎగువ మానేరు ను సందర్శించిన జిల్లా కలెక్టర్

**గంభీరావుపేట సెప్టెంబర్ 2 ఇం మనవార్తా ప్రతినిధి**

గంభీరావుపేట మండలం లింగన్నపేట బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నర్మాల గ్రామంలోని ఎగువ మానేరు జలాశయాన్ని సోమవారం రోజున జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్. సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. డ్యాం పరిసర ప్రాంతాలకు సందర్శనార్థం ప్రజలను వెళ్లకుండా చూడాలని, లింగన్నపేట వాగు బ్రిడ్జిపై లో లెవెల్ వంతెన నిర్మాణ%శీ% జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ కు గ్రామస్తులు ఒక్కరి గురించి పాతబ్రిడ్జి కుల కొట్టారని, ఎక్కడ కూడా పాత బ్రిడ్జి కూలగొట్టి కొత్తది నిర్మించలేదని గంభీరావుపేటలోని లింగన్నపేట బ్రిడ్జి మాత్రం కూలగొట్టారని కలెక్టర్ కు వివిధ పార్టీలకు చెందిన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇరిగేషన్ అధికారి అమరేందర్ రెడ్డి, తహసిల్దార్ లగిశెట్టి భూపతి, ఎంపీడీవో రాజేందర్, ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్సై బి రామ్మోహన్, తో పటు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, బిజెపి మండల అధ్యక్షుడు గంట అశోక్ తో పాటు గడ్డమీద ప్రసాద్ రెడ్డి దేవసాని కృష్ణ తో పాటు పలువు నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యావంతులవేదిక నూతన కార్యవర్గం ఎన్నిక



**హసన్ పర్తి సెప్టెంబర్ 2(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):** 1-9- 2024 ఆదివారం రోజున సాయంత్రం 5 గంటలకు దర్గా రోడ్డులో గల ఒక వేడుకల మందిరం నందు తెలంగాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రబాను అధ్యక్షతన హనుమకొండ, వరంగల్ జిల్లాల సర్వసభ్య సమావేశం జరిగినది ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జగదీష్ ,ప్రొఫెసర్ రమాదేవి రాష్ట్ర కార్యదర్శి డ్యాగల సారయ్య హాజరయ్యారు. సభాధ్యక్షులు డాక్టర్ చంద్రబాను మాట్లాడుతూ విద్యావంతుల వేదికలో పనిచేసేవారు ప్రజాపక్షంగా ఉండి పీడితల పక్షాన క్రియాశీలకంగా పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ విద్యావంతుల వేదిక క్రియాశీలకంగా పని చేసిందని తెలియజేశారు. రాష్ట్ర కార్యదర్శి డ్యాగల సారయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జయశంకర్ సార్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకు వెళ్తూ ప్రజా సమస్యల మీద నిరంతరం పోరాడుతూనే ఉందని భావజాల వ్యాప్తికి తెలంగాణ విద్యావంతుల వేదిక తోడ్పడిందని ప్రస్తుతం కనబడుతున్న మార్పు లో తెలంగాణ విద్యావంతుల వేదిక భాగస్వామ్యం ఉంది అని తెలియజేస్తూ అంబేద్కర్ గారు చెప్పిన బోధించు, సమీకరించు, పోరాడు అనే మూల సూత్రాలపైనే తెలంగాణ విద్యావంతుల వేదిక పనిచేయాలని జయశంకర్ సార్ ఎప్పుడూ చెప్పేవాడని అదే మార్గంలో తెలంగాణ విద్యావంతుల వేదిక ముందుకు వెళుతుందని గత పది సంవత్సరాలు ప్రజాసంఘాలు, పౌర సమాజం తెలియని నిర్బంధాన్ని ఎదుర్కొందని ప్రస్తుతం ప్రజాస్వామ్య వాతావరణం నెలకొందని దీనిని తెలంగాణ విద్యావంతుల వేదిక ముందుకు తీసుకు వెళుతూ ప్రభుత్వం స్వార్థపూరితంగా, అప్రజాస్వామికంగా వ్యవహరించినట్లయితే తప్పకుండా ప్రభుత్వాన్ని ఎండగడుతుందని తెలియజేశారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ ను తక్షణమే మరమ్మత్తులు చేయించాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 2 (మనవార్త ప్రతినిధి)**

సుజాతనగర్జి సుజాతనగర్ మండలంలోని నాయకులగూడెం గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ రిపేర్ కు వచ్చి 15 రోజులు కావస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని సిపిఐ మండల సంయుక్త కార్యదర్శి కుమారి హనుమంతరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మినరల్ వాటర్ ప్లాంట్ ను సందర్శించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయకులగూడెం లెనిన్ నగర్ దేగల మడుగు లక్ష్మక్క పేట గ్రామాల ప్రజలు నిత్యం సుమారు 600 కుటుంబాలు తాగునీటి కోసం మినరల్ వాటర్ ప్లాంట్ పై ఆధారపడి జీవిస్తున్నారు. వర్షాలు కారణంగా గ్రామాలలో డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ జ్వరాలతో బాధపడుతుంటే గ్రామాలలో బోరింగ్ ల వద్ద నీరు త్రాగలేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మినరల్ వాటర్ ప్లాంట్ ను మరమ్మత్తులు చేయించాలని అధికారులకు పలువురు తెలిపిన పట్టించుకోవడంలేదని ఇకనైనా పంచాయతీ అధికారులు పట్టించుకోని మరమ్మతులకు గురైన వాటర్ ప్లాంట్ ను తక్షణమే రిపేరు చేయించి ప్రజలందరికీ మినరల్ వాటర్ తాగునీటిని అందించాలని ఆయన కోరారు

## మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన భారతీయ జనతా పార్టీ జిల్లా మోర్చా అధ్యక్షుడు మార్టిన్ లూథర్



**వరంగల్ సెప్టెంబర్ 2(మనవార్తప్రతినిధి)** :వరంగల్ తూర్పు నియోజకవర్గం 24వ డివిజన్లో సీజనల్ వ్యాధులపై భారతీయ జనతా పార్టీ జిల్లా ఎస్సీ సెల్ మోర్చా అధ్యక్షుడు పోలపాక మార్టిన్ లూథర్ ఆధ్వర్యంలో ఈరోజు వరంగల్ మున్సిపల్ కమిషనర్ కలిసి 24 డివిజన్లో విష జ్వరలు , డెంగ్యూ మలేరియా కాలనీలో పిచ్చి మొక్కలు దోమలు, డ్రైనేజీ సమస్యల గురించి, మరియు ముంపు ప్రాంతాలైన దళిత కాలనీలు వరద, ప్రాంతాల దళిత మున్సిపల్ సిబ్బంది సోదరీ సోదరీమణులు జాగ్రత్తల , గురించి వరంగల్ మున్సిపల్ కమిషనర్ గారికి భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోలపాక లూథర్ మార్టిన్ కమిటీ సభ్యులతో కలిసి మున్సిపల్ కమిషనర్ కు మెమొరాడం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదాసి రాజు జనరల్ సెక్రెటరీ ఉసిల్ల దయాకర్,సదానందం, అనిత,తగరం బాబు, రాజు, జన్ను రవి, వీరస్వామి,ప్రవీ, న్ విజయ్ భాస్కర్,తదితరులు డివిజన్ సమస్యల గురించి కమిషనర్ గారికి తెలియజేయడం జరిగింది.

## దొంగలను పట్టుకుని 25 ద్విచక్రవాహనాలను స్వాదీనం చేసుకున్న పోలీసులు



**జహీరాబాద్, సెప్టెంబర్ 2 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** వాహనాలను తనిఖీ చేస్తూ దొంగలను పట్టుకుని, 25 ద్విచక్ర వాహనాలు జహీరాబాద్ పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం, జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్, జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి ఉత్తర్వుల మేరకు, సిఐ శివలింగం ఆదేశానుసారం సోమవార ఉదయం సుమారు 6 గంటల సమయంలో ఎస్ఐ యం కాశీనాథ్ సిబ్బందితో కలిసి జహీరాబాద్ పట్టణంలోని పరంపర స్వీట్ హౌస్ ముందు వాహనాల తనిఖీ చేశారు. జహీరాబాద్ వైపు నుండి హైదరాబాద్ వైపు ముగ్గురు వ్యక్తులు మూడు ద్విచక్ర వాహనాల పై వెలుతున్న వారిని అదుపులో తీసుకొని విచారించగా, వారి వద్ద ఎలాంటి ధ్రువ పత్రాలు లేవని, గత కొంత కాలంగా వాహనాలను దొంగలిస్తున్నామని తెలుపగా ఏ-1 మచ్నూరి వినోద్ కుమార్ అలియాస్ బేగరి రాజు అలియాస్ చింటు తండ్రి గాలప్ప అలియాస్ బాలయ్య, వయసు 19, కులం ఎస్సీ మాల, వృత్తి కూలీ, శంషోద్దీన్ పూర్ గ్రామం రాయికోడ్ మండల్ గా, ఏ-2 మహమ్మద్ జుబేర్ తండ్రి ఖమర్, వయసు 23, వృతి పెయింటర్, బాబు మోహన్ కాలనీ జహీరాబాద్ గా, ఏ-3 మహమ్మద్ షఫీ తండ్రి మహమ్మద్ మక్సుద్ ఆలీ, వయస్సు 20, వృత్తి కూరగాయల వ్యాపారం, శాంతి నగర్ జహీరాబాద్ లు గా గుర్తిస్తూ, వారు సుమారు ఆరు నెలల నుండి సంగారెడ్డి, సదాశివపేట, జహీరాబాద్ పట్టణాలలో 25 మోటార్ సైకిల్లు, ఒక ఆటో దొంగలించినట్టు తెలిపారు. వాటి విలువ సుమారు 15 లక్షల వరకు ఉంటుందని, వారిని అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరుస్తామన్నారు. ముగ్గురు దొంగల్ని పట్టుకోవడంలో, 25 ద్విచక్ర వాహనాలను రికవరీ లో పాల్గొన్న టౌన్ ఎస్ఐ లను, పోలీస్ సిబ్బందిని, డిఎస్పి రామ్మోహన్ రెడ్డి అభినందించారు.

## అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం



**గంభరావుపేట సెప్టెంబర్ 2మన వార్త ప్రతినిధి** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి వి.విజయలక్ష్మి గారు తెలిపారు. కంప్యూటర్ సైన్స్-1, కామర్స్ -2, తెలుగు-2, ఇంగ్లీష్-1, సబ్జెక్టుల్లో పీజీ 55 శాతం, మరియు SC,ST అభ్యర్థులకు 50 శాతం మార్కులు ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పీహెచ్ డి , నెట్, సెట్ మరియు బోధన అనుభవం ఉన్న వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, అర్హత కలిగిన అభ్యర్థులు బుధవారం 04-09-2024 సాయంత్రం 4 గంటల లోపు అప్లికేషన్స్ కళాశాలలో ఇవ్వగలరని తెలిపారు. ఎంపిక ప్రక్రియ గురువారం 05-09-2024 సిరిసిల్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 10:00 గంటలకు నిర్వహించబడును.

## ఎగువ మానేరు మత్తడికి ప్రత్యేక పూజలు చేసిన మండల కాంగ్రెస్ నాయకులు



**గంభీరావుపేట, సెప్టెంబర్ 2 (మనవార్త ప్రతినిధి)** గంభీరావుపేట మండలం నర్మల ఏగువ మానేరు మత్తడి దూకుతుండడంతో సోమవారం రోజున గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి మత్తడి దూకుతున్న ఎగమనేరుకు ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయ కొట్టారు. అనంతరం మండల అధ్యక్షులు హమీద్ మాట్లాడుతూ ఎగువ మానేరు జలాశయం కోసం కాంగ్రెస్ ప ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని. రుణమాఫీ కానీ రైతులకు రైతుల పక్షపాతి అయినా తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల శాసన సభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి లతో మాట్లాడి రుణమాఫీ చేయిస్తామన్నారు, ఇప్పటికైనా ప్రతిపక్షాలు నిందలు వేయడం మానుకొవాలని మంచిని మంచి అనడం చెడును చెడు అనడం నేర్చుకోవాలన్నారు. ఒకరిద్దరి కి రుణమాఫీ జరగకపోతే బిఆర్ఎస్ పార్టీ నాయకులు వారిని రెచ్చగొట్టి రుణమాఫీ జరగడం లేదని ఆరోపించడం వాళ్లంతా మూరు?లు దేశంలో ఎవరూ లేరని వారు విమర్శించారు,గంగమ్మ తల్లి పూజా కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమ్మిరి శెట్టి తిరుపతి నాయకులు కొండాపురం శ్రీనివాస్ రెడ్డి బండారి బాల్ రెడ్డి, నిర్మల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.